కేసీఆర్‌తో నల్లగొండ నేతల భేటీ

జూలూరు సంకలనం చేసిన 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేసీఆర్

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నేతలు శనివారం అధినేత కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎర్రవెల్లిలోని నివాసానికి వెళ్లిన నేతలు అధినేతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, రమావత్ రవీంద్రకుమార్, బొల్లం మల్లయ్యయాదవ్, గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, గాదరి కిశోర్, నల్లమోతు భాస్కరరావు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నేతలు బూడిద భిక్షమయ్యగౌడ్, బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి, పాల్వాయి స్రవంతి, రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మందడి సైదిరెడ్డి, చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, పల్లె ప్రవీణ్ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి, వలమల కృష్ణ, నూకల యుగంధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

- హైదరాబాద్(నమస్తే తెలంగాణ)



కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

'అందరికీ అమ్మ' ఆవిష్కరణ

తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ సంకలనం చేసిన 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు. తెలంగాణ అస్తిత్వ పతాకగా, రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆరాధన పూరితంగా ఉన్న తెలంగాణ తల్లి రూపం, సారం, నేపథ్య అంశాలతో జూలూరు ఆ పుస్తకాన్ని తెచ్చారు. ఈ సందర్భంగా జూలూరు గౌరీశంకర్‌ను కేసీఆర్ అభినందించారు.

సంక్రాంతికి ఇందిరమ్మ ఇండ్లు ఉత్తమాటే!

ఇంకా 40శాతం పూర్తి కావాల్సిన సర్వే • గ్రేటర్ పరిధిలో సర్వేకు మరో15 రోజులు పడుతుందట

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): సంక్రాంతికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఇటీవల మంత్రి చేసిన ప్రకటన ఆచరణకు నోచుకునే అవకాశాలు కనిపించడం లేదు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి సర్వే జిల్లాల్లో ఇప్పటికి 60 శాతం, గ్రేటర్ హైదరాబాద్‌లో కేవలం 10 శాతం మాత్రమే పూర్తయినట్టు తెలుస్తున్నది. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం రాష్ట్రంలో 80 లక్షలకుపైగా దరఖాస్తులొచ్చిన విషయం విదితమే. కేంద్రం అమలుచేస్తున్న పీఎంఏవై పథకంతో కలిపి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో దరఖాస్తుదారుల వివరాలన్నీ పీఎంఏవై యాప్‌లో నమోదు చేయాల్సి వచ్చింది. దరఖాస్తుదారుల సమగ్ర సమాచారం నమోదు చేస్తేనే సదరు యాప్ దరఖాస్తును పరిగణనలోకి తీసుకుంటుంది. దీంతో అధికారులు దరఖాస్తుదారుల ఇంటింటి సర్వే చేపట్టి వివరాలు, వారి ఫోటోలను సేకరిస్తున్నారు. జిల్లాల్లో సైతం ఇప్పటివరకు 60 శాతమే సర్వే పూర్తయింది. సర్వే సిబ్బంది చాలా గ్రామాలకు వెళ్లకపోగా, వెళ్లిన గ్రామాల్లో సైతం డోర్‌లాక్‌లు, ఇతరత్రా కారణాలతో వివరాల సేకరణ జరగలేదని సమాచారం. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లో మొత్తం 150 డివిజన్ల పరిధిలో 10.71 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 1.71 లక్షల దరఖాస్తుదారుల వివరాలు మాత్రమే యాప్‌లో నమోదు చేశారు. సర్వే పూర్తిచేసేందుకు ఇంకా 15 రోజులు పడుతుందని గృహనిర్మాణ సంస్థ ఎండీ ప్రకటించారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి నాటికి 4.5 లక్షల ఇండ్ల మంజూరు కష్టంగానే కనిపిస్తున్నది.

ఏడాది దాటినా కొలిక్కిరాని ఇళ్ల పథకం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయింది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సీఎం పదేపదే ఎన్నికల ప్రచారంలో ప్రకటించారు. ఆ ఆరు గ్యారెంటీల్లో ఒకట్టైన ఇందిరమ్మ ఇండ్ల పథకం మాత్రం ఇంతవరకు కొలిక్కిరాలేదు. 2023 డిసెంబర్ 28 నుంచి గత ఏడాది జనవరి 6వ తేదీవరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు. గత ఏడాది మార్చి 11న సీఎం చేతులమీదుగా భద్రాచలంలో పథకాన్ని ప్రారంభించారు. అనంతరం పార్లమెంటు ఎన్నికల ఫలితాల తరువాత ప్రక్రియ చేపడతామన్నారు. దసరాకు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. ఇంతవరకు చాలాచోట్ల ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాలేదు. దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. అదికూడా అమలుకాలేదు. సెప్టెంబర్‌లో దరఖాస్తుల పరిశీలన ప్రారంభించి డిసెంబర్ 5న యాప్‌ను ఆవిష్కరించారు. గత నవంబర్‌లో వివరాల సేకరణకు సర్వే చేపట్టగా, ఇప్పటివరకు 60శాతం వరకు సర్వే పూర్తయింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కేంద్ర సహకారంతో లబ్దిదారులకు నాలుగు దశల్లో 5 లక్షలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే.

అధికారులు రాలేదని ఆందోళన వద్దు: ఎండీ

దరఖాస్తుదారుల ఇండ్లకు వెళ్లి అన్ని వివరాలూ సేకరిస్తామని గృహనిర్మాణ సంస్థ ఎండీ ఒక ప్రకటనలో హామీ ఇచ్చారు. తమ ఇండ్లకు అధికారులు రాలేదని ఎవ్వరూ ఆందోళన చెందరాదని ఆయన భరోసా ఇచ్చారు. దరఖాస్తుదారులు ఎక్కడికీ వెళ్లొద్దని, వచ్చే 15 రోజుల్లో అధికారులే మీ ఇంటివద్దకు వస్తారని స్పష్టంచేశారు. ప్రస్తుతం నివసిస్తున్న ఇల్లు సొంతమా? లేక అద్దె ఇల్లా? ఆ ఇంటిని దేనితో నిర్మించారు? తదితర వివరాలు ఫొటో తీసుకొని యాప్‌లో అప్‌లోడ్ చేస్తామని ఎండీ వివరించారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారి సస్పెన్షన్

మహాముత్తారం, జనవరి 4 : ఇందిరమ్మ ఇల్లు కోసం ఒక్కొక్కరి నుంచి రూ.500 చొప్పున వసూలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారి టీఏ ప్రసాద్ సస్పెండ్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దౌత్‌పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే అధికారి, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్ సర్వే కోసం ఇంటింటికీ రూ.500 చొప్పున వసూలు చేశాడని పలువురు బాధితులు గత డిసెంబర్ 31న ఎంపీడీవోకు ఫిర్యాదు చేయగా, ఈ నెల ఒకటిన 'నమస్తే తెలంగాణ'లో 'పైసలిస్తేనే ఇందిరమ్మ ఇల్లు' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం స్పెషల్ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు గ్రామంలో విచారణ చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ ఎన్ని డబ్బులు ఇచ్చారు? ఎంతమంది ఇచ్చారు? అని బాధితులను అడిగి తెలుసుకొని కలెక్టర్‌కు నివేదించారు. ఆ మేరకు సర్వే అధికారి టీఏ ప్రసాద్‌ను సస్పెండ్ చేశారు.

మీ కడుపు నిండితే చాలా?

- నిరుద్యోగుల ఆకలి తీరిందా?
- ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): రూ.32,000 ప్లేటు మీల్స్‌తో మంత్రులకు కడుపు నిండితే చాలా? నిరుద్యోగుల కుటుంబాలు ఆకలితో అలమటించినా పట్టించుకోరా? అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు. ప్రజాప్రభుత్వం మరీ ఇంత బిజీనా? నియామక పత్రాలు ఇవ్వడానికి కూడా సమయం లేదా? అని శనివారం ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డి సర్కారును నిలదీశారు. 'అయ్యా.! డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు.. దయచేసి కొంచెం ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీ ఎన్పీడీసీఎల్)లో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వడానికి కొంచెం సమయాన్ని కేటాయించండి. జెన్‌కోలో ఇంజినీర్లు, కెమిస్టులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాల కోసం మూడు నెలలుగా రోజూ చకోర పక్షుల్లా భిక్షాటన చేస్తున్నారు. వాళ్లేం పాపం చేసిండ్రు? ప్రజాప్రభుత్వం మరీ ఇంత బిజీనా? నియామక పత్రాలు ఇవ్వడానికి కూడా ముహూర్తాలు కావాలా?' అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చురకలు అంటించారు.

'హెచ్ఎంపీవీ'తో ప్రమాదం లేదు: డీహెచ్ రవీందర్

హైదరాబాద్, జనవరి 4 (నమస్తే తెలంగాణ): హ్యూమన్ మెటాన్యుమో వైరస్ (హెచ్ఎంపీవీ) ప్రమాదకారి కాదని డీపీహెచ్ రవీందర్ నాయక్ తెలిపారు. సాధారణ జలుబుతోపాటు శీతాకాలంలో వచ్చే ఇతర లక్షణాలు కలిగిస్తుందని, దీని గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎక్కడా హెచ్ఎంపీవీ కేసులు నమోదు కాలేదని తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

ఎంత మందికి రుణమాఫీ చేశారు?

- దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలి
- రేవంత్ సర్కారుకు మాజీ ఎమ్మెల్యే గండ్రసవాల్

శాయంపేట, జనవరి 4: రుణమాఫీపై రేవంత్ సర్కారు దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు. ఎవరికి ఎంత మాఫీ చేశారో గ్రామాల వారీగా జాబితా ప్రకటించాలని సవాల్ విసిరారు. హనుమకొండ జిల్లా శాయంపేటలో శనివారం విలేకరుల సమావేశంలో గండ్ర మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా పెట్టుబడి సాయంగా అందించిన రైతు బంధును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతు భరోసా కింద రూ. 7,500 ఇస్తామన్న హామీని ఏడాదైనా నెరవేర్చలేదన్నారు. క్యాబినెట్ భేటీలో ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవాలన్నారు. రైతు రుణమాఫీ సగం కూడా జరగలేదని, ఏ గ్రామానికి వెళ్లినా మాఫీ కాలేదని రైతులు చెబుతున్నారని అన్నారు. ఎవరికి రుణమాఫీ అయిందో చెప్పే ధైర్యం ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బాల్నే తిలక్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. తిలక్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నాయకులు మారపల్లి నందం, కొమ్ముల శివ, గాజే రాజేందర్, దైనంపెల్లి సుమన్, ఇటుకాల పాపారావు, గంటా శ్యాంసుందర్‌రెడ్డి, అరికిల్ల ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఫ్యాక్టరీ పేలుళ్లలో బచ్చన్నపేటవాసి మృతి

యాదాద్రి భువనగిరి జిల్లా పెద్దకందుకూరులో ఘటన

కనుకయ్య(ఫైల్)

బచ్చన్నపేట, జనవరి 4 : యాదాద్రి భువనగిరి జిల్లా పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ ఫ్యాక్టరీలో శనివారం తెల్లవారుజామున సంభవించిన పేలుళ్లలో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన మార్క కనుకయ్య(52) దుర్మరణం పాలయ్యారు. వివరాలిలా ఉన్నాయి. మార్క లక్ష్మి-మల్లయ్య దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కొడుకు కనుకయ్య 25 ఏళ్లుగా పెద్దకందుకూరులోని ఫ్యాక్టరీలో కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రతి రోజూ బచ్చన్నపేట నుంచి ఫ్యాక్టరీకి వెళ్లి వస్తుంటాడు. ఈ క్రమంలో శనివారం ఫ్యాక్టరీలో జరిగిన భారీ పేలుళ్లలో కనుకయ్య మృతి చెందాడని విషాద వార్త తెలుసుకున్న అతడి కుటుంబసభ్యులు, బంధువులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. కనుకయ్యకు భార్య కవిత, కొడుకు వినయ్, కుమార్తె చంద్రిక ఉన్నారు. కుమారుడు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఉద్యోగం, కుమార్తె లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నది.

రామప్పకు చేరిన దేవాదుల నీరు

వెంకటాపూర్, జనవరి 4 : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సులోకి దేవాదుల నీరు శనివారం చేరుకుంది. దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి ఒక పైపులైన్ ద్వారా రామప్ప చెరువులోకి నీటిని ఇరిగేషన్ అధికారులు పంపింగ్ చేస్తున్నారు. ఇక్కడి నుంచి పాకాల, రంగాయచెరువు, రామచంద్రాపూర్ తదితర చెరువులకు రెండు మోటర్ల ద్వారా మూడు టీఎంసీల నీటిని తరలించనున్నట్లు డీఈ రవీందర్‌రెడ్డి తెలిపారు.

భూపాలపల్లిలో శనివారం ఉదయం కురుస్తున్న పొగమంచు

గజగజ

భూపాలపల్లిలో చలిమంట కాగుతున్న ప్రజలు

- పెరిగిన చలి తీవ్రత
- వణుకుతున్న జనం
- చలిమంటతో ఉపశమనం

చలి మళ్లీ మొదలైంది. మూడు రోజుల నుంచి గజగజ వణికిస్తున్నది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలి ప్రభావం పెరిగింది. తెల్లవారుజాము నుంచే మంచు కురుస్తోంది. పొద్దెక్కినా చలి వణుకు తగ్గకపోవడంతో బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. ఇక సాయంత్రం అయిందంటే చాలా వాతావరణం మరింత చల్లగా మారడంతో చలిమంట వేసుకొంటూ ఉపశమనం పొందుతున్నారు. భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని జాతీయ రహదారిపై శనివారం ఉదయం వీధి లైట్ల వెలుగుల్లో వేళపాగమంచు కురుస్తున్న దృశ్యం ఆకట్టుకున్నది.

- ఫొటోగ్రాఫర్, భూపాలపల్లి, జనవరి 4

రైళ్ల సమయాల్లో స్వల్ప మార్పులు

కాజీపేట, జనవరి 4: భారత రైల్వేశాఖ ఇటీవల రైళ్ల టైం టేబుల్లో స్వల్ప మార్పులు చేసింది. ఇందులో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లే పలు రైళ్ల రాకపోకల సమయాలు మారాయి. ప్రతిరోజు, వీక్లీ రైళ్ల సమయాల మార్పులను ప్రయాణికులు గమనించాలని రైల్వే అధికారులు కోరారు.

రైలు పేరు, నంబర్	వెళ్లే ప్రాంతాలు	కాజీపేటకు వచ్చే సమయం	వెళ్లే సమయం
ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (17011)	సికింద్రాబాద్- కాగజ్‌నగర్	ఉదయం 07:08 గంటలు	ఉదయం 07:10 గంటలు
తెలంగాణ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(12723)	హైదరాబాద్ -న్యూఢిల్లీ	ఉదయం 07:58 గంటలు	ఉదయం 8 గంటలు
చార్మినార్ ఎక్స్‌ప్రెస్(12759)	తాంబూరం -హైదరాబాద్	ఉదయం 04:33 గం..	ఉదయం 04:35 గం..
గోల్కొండ ఎక్స్‌ప్రెస్(17202)	సికింద్రాబాద్-గుంటూరు	మధ్యాహ్నం 02:48 గం..	మధ్యాహ్నం 02:50 గం..
కాకతీయ ఫాస్ట్ ప్యాసింజర్(17659)	సికింద్రాబాద్- భద్రాచలం రోడ్డు	సాయంత్రం 07:48 గం..	సాయంత్రం 07:50 గం..
కాకతీయ ఫాస్ట్ ప్యాసింజర్(17660)	భద్రాచలం రోడ్డు- హైదరాబాద్	ఉదయం 07:43 గం..	ఉదయం 07:45 గం..
లోకమాన్యతిలక్ ఎల్‌టీటీ(18520)	ముంబై -విశాఖపట్నం	రాత్రి 09:43 గం..	రాత్రి 09:45 గంటలకు..

వీక్లీ రైళ్ల వేళలు..

గోరఖ్‌పూర్ స్పెషల్(07075)	హైదరాబాద్-గోరఖ్‌పూర్	శుక్రవారం రాత్రి 11:23 గం..	రాత్రి 11:25గంటలకు..
గోరఖ్‌పూర్ స్పెషల్(07076)	గోరఖ్‌పూర్-హైదరాబాద్	సోమవారం మధ్యాహ్నం 01:15 గం..	మధ్యాహ్నం 01:17గం..
దర్భంగ ఎక్స్‌ప్రెస్(17007)	సికింద్రాబాద్-దర్భంగ	బుధ, ఆదివారం అర్ధరాత్రి 12:33గం..	రాత్రి 12:35గం..
రాజధాని ఎక్స్‌ప్రెస్(12437)	సికింద్రాబాద్ - నిజాముద్దీన్	బుధవారం మధ్యాహ్నం 02:38 గం..	మధ్యాహ్నం 02:40గం..
రాయపూర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(12771)	సికింద్రాబాద్- రాయపూర్	మంగళ, గురు, శనివారాల్లో అర్ధరాత్రి 12:33 గం..	రాత్రి 12:35గం..
సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్(17206)	కాకినాడ- షిర్డీసాయినగర్	సోమ, బుధ, శనివారాల్లో మధ్యాహ్నం 12:58 గం..	మధ్యాహ్నం 1గం..
నాందెడ్ ఎక్స్‌ప్రెస్ (20811)	విశాఖపట్నం- నాందెడ్	బుధ, గురు, ఆదివారం ఉదయం 04:43 గం..	ఉదయం 04:45గం..
నాగావళి ఎక్స్‌ప్రెస్ (20809)	సంభల్‌పూర్- నాందెడ్	సోమ, మంగళ, శనివారాల్లో ఉదయం 04:43 గం..	ఉదయం 04:45గం..
పుణె వీక్లీ స్పెషల్ (22152)	కాజీపేట రైల్వే స్టేషన్- పుణె	ఆదివారం	మధ్యాహ్నం 13:25గం..

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి:28 Yrs, 5'8" Yrs, MS, USA, SWE, 150K, I140, 70 Cr. ప్రాపర్టీ గల వరుడికి USA వధువు కావలెను. 7207930999
★కమ్మ:30 Yrs, 5'9", CA, Accounts Officer, 40 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★కాపు:30 Yrs, 5'10", B.Tech, (IIT), Software, 47 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★మున్నూరుకాపు:29 Yrs, 5'8", M.Tech., (IIT), Software, 20 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444
★విశ్వబ్రాహ్మిణ్:30 Yrs, 6 Ft, MS, USA, SWE, 90K, H1B గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★ముదిరాజ్:33 Yrs, 5'10", B.Tech, సెంట్రల్ గవర్నమెంట్ జాబ్, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★యాదవ: 30 Yrs, 5'8", B.Tech, MBA (IIM), సాఫ్ట్‌వేర్, 30 LAKHS P/A వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★మాల: 32 Yrs, 5'10', M.Tech., (IIT), సెంట్రల్ గవర్నమెంట్ జాబ్, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444
★ మాదిగ: 32 Yrs, 5'5", B.E, సాఫ్ట్‌వేర్, 18 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599
★ II Match-Cast No Bar: 45 Yrs, 5'11", MS, USA, SWE, 250K, Green Card వరునికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను
★ రెడ్డి:27 Yrs, 5'4", B.Tech, సాఫ్ట్‌వేర్, 6 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★కమ్మ:25 Yrs, 5'6", M.Tech, సాఫ్ట్‌వేర్, 30 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★కాపు:26 Yrs, 5'5", B.Tech., సాఫ్ట్‌వేర్, 32 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444
★మున్నూరుకాపు:28 Yrs, 5'5", M.Tech, సాఫ్ట్‌వేర్, 18 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★గంగపుత్ర:32 Yrs, 5'3", M.Tech, SWE, 50,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★యాదవ:26 Yrs, 5'2", B.Tech సాఫ్ట్‌వేర్, 8 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★ముదిరాజ్:28 Yrs, 5'1", B.Tech, సాఫ్ట్‌వేర్, 9 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★మాల: 31 Yrs, 5'6", M.Tech, Ph.D., (South Africa) గల వధువుకు USA/UK, CANADA వరుడు కావలెను. 9010051444
★మాదిగ: 32 Yrs, 5'3", B.Tech, MS, Australia, 60 K గల వధువుకి US/Australia, CANADA, UK వరుడు కావలెను. 9248064777
★II Match-Caste No Bar: 41 Yrs, 5'2", MBA, సాఫ్ట్‌వేర్, 20 Lakhs P/A గల వధువుకు USA/India వరుడు కావలెను. 7207930999

వేదికలు
★ఫ్రీ: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు/వరుల వివాహ సంబంధములకై మీ ఫొటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. "మా సేవ" మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857